కర్నూలు | నంద్యాల
వార్త
4 మార్చి , 2025 మంగళవారం పేజీలు 4

## ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి.

**: అర్జీలను గడువు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.**

**: అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి: సబ్ కలెక్టర్**

**ఆదోని, మార్చి 03 ప్రభాతవార్త :**
పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు. మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. : 1. దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కౌతాలం మండలం వల్లూరు గ్రామానికి చెందిన ఆనందు అర్జీ సమర్పించుకున్నారు. 2. ఆదోని పట్టణానికి చెందిన రాము కు సంబంధించి సర్వే నెంబర్ 337 నందు 1.19 ఎకరాల భూమి వారసత్వంగా వచ్చినది. ప్రస్తుతం సదరు భూమి రెవెన్యూ రికార్డు నందు నా యొక్క పేరు మార్పు అయినది, కానీ వ్యవసాయ శాఖ కార్యాలయం రికార్డ్స్ నందు మా పెద్దల పేరు అలానే చూపిస్తుందని దయతో విచారణ చేసి నా యొక్క పేరును నమోదు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు. 3. ఆదోని పట్టణం 25 వ వార్డు క్రాంతి నగర్ నందు నూతనంగా నిర్మించిన వంతెన నిర్మాణ ప్రదేశంలో రాత్రి సమయంలో



విద్యుత్ దీపాలు లేకపోవడం ద్వారా ఇబ్బందులు జరుగుచున్నవి. దయతో విద్యుత్ పోల్ ఏర్పాటు చేయాలని పట్టణానికి చెందిన నాగేంద్ర రెడ్డి అర్జీ సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వాయర్స్ శ్రీనివాస రాజు, వేణు సూర్య, డిఎల్పిఓ నూర్జహాన్, ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, డిప్యూటీ డిఈఓ వెంకటరమణా రెడ్డి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సత్యవతి, ఉప తాసిల్దార్లు గుండాల నాయక్, వలి భాష, తదితరులు పాల్గొన్నారు.

## రీఓపెన్ దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపండి

**– అధికారులను ఆదేశించిన జిల్లాకలెక్టరు**

**నంద్యాల, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి**
ప్రజాసమస్యల పరిష్కారవేదికలో స్వీకరించి రీ ఓపెన్ అయిన దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ సరైన పద్ధతిలో సమాధానం ఇవ్వకపోవడం వల్లే పదేపదే దరఖాస్తులు వస్తున్నాయన్నారు. నంద్యాల, ఆత్మకూరు. డోన్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేల లాగిన్‌లో 8, డోన్ ఆర్‌డిఓ లాగిన్‌లో 4, డిఐజి లాగిన్‌లో 3, డిఎస్ఓ లాగిన్‌లో 3, డిపిఓ లాగిన్‌లో 2 దరఖాస్తులు రీ ఓపెన్ అయ్యాయన్నారు. క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కారమార్గాలు చూపాలని కలెక్టరు ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్‌లకు సంబంధించి బియాండ్ ఎస్ఎల్ఏలో వున్న 37దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న4రీఓపెన్ దరఖాస్తులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఏళ్ల తరబడి పరిష్కారం కాని భూసమస్యలకు రెవెన్యూ అధికారులు సమన్వయంతో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. స్వీకరించిన వినతులకు సంబంధించి దొర్నిపాడు మండలం గుండుపాపల గ్రామానికి చెందన రజనీ వితంతు పెన్షన్ మంజూరు, నందికొట్కూరుకు చెందిన రాజేంద్రప్రసాద్ పూర్వీకులకు చెందిన పొలాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని కోరారు. పగిడ్యాలమండలం ఎన్.ఘణపురం గ్రామానికి చెందిన శివలీల వికలాంగురాలినైనా తనకు మూడు చక్రాల బండిని ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు. పిజిఆర్ఎస్‌లో 196మంది అర్జీదారులు వారి సమస్యలకు సంబంధించి కలెక్టరుకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింటుకలెక్టరు సి.విష్ణుచరణ్, డిఆర్ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అయ్యో.. ఇదేమి దోపిడీ..!

- ఆలూరులో జోరుగా జీరో వ్యాపారం
- ప్రజలకు బంగారం దూరమేనా..!
- అమాంతంగా పెరుగుతున్న ధరలు..
- అంతులేని బంగారు వ్యాపారుల మోసాలు
- లైసెన్స్ లేకుండానే.. యథేచ్ఛగా పసిడి అమ్మకాలు
- కొనబోతే కొరివి అమ్మబోతే అడవి
- కంప్యూటర్ బిల్లులు ఇవ్వరు తెల్లకాగితం పై బిల్లు రాతలు
- వ్యాపారుల మోసాలకు అడ్డుకట్ట వేసేదెవరు

**మహిళలకు బంగారు నగలంటే .. మహా మోజు, చిన్నపాటి ఆభరణమైనా కొనుగోలు చేయని మహిళ ఉందంటే అతిశయోక్తి కాదు. దేశ ప్రజల జీవితాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కనకం క్రమేపీ దూరమవుతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎన్నడులేని విధంగా గత రెండు సంవత్సరాల నుండి పసిడి ధరలు, వెండి ధరలు అమాంతం ఆకాశానికి చేరుకున్నాయి. బంగారమంటే కొనాలంటే మధ్యతరగతి ప్రజలు ఉలిక్కిపడే పరిస్థితి నెలకొన్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న బంగారు ధరలతోపాటు నగలు కొనుగోలు వ్యాపారుల మోసాలకు అంతులేకుండా పోతుంది.**



**ఆలూరు రూరల్, మార్చి3, ప్రభాతవార్త:**
ఆలూరులో బంగారు ఆభరణలు విక్రయించే ఐదు షాప్‌లు ఉండగా అందులో ఎవరెవరికి లైసెన్స్‌లు ఉన్నాయో కూడా అర్థంకాని పరిస్థితి. అంతేగాక నాణ్యతలేని బంగారు నగలను విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. కంప్యూటర్ బిల్లులు ఇవ్వకుండా తెల్లకాగితాల పై రాసి ఇస్తున్నారంటే దోపిడి ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. ఆలూరు పట్టణంలో బంగారు అంగళ్లల్లో జీరో వ్యాపారం జోరుగా సాగుతోందని చెబుతున్నారు. అంగడంగడికి బంగారు ధర మారడం ఆలూరులో కనిపిస్తుంది. కొనుగోలు సమయంలో తరుగు, కూలీ అంటు అధికంగా వసూళ్లు చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. బంగారు విక్రయించే వా ్యపారస్తులు అనదికాలంలోనే కోటీశ్వరులుగా మారడం వెనుక అంతర్యామేమిటో పరమాత్ముడికే ఎరుక. బంగారు కొనుగోలు చేసినా, వి క్రయించినా వ్యాపారులకే లాభంకాని ప్రజలకు మాత్రం నష్టమే కలుగుతుందని కొంత మంది ప్రజలు వాపోతున్నారు. ఆలూరులో ఒక బంగారు షాప్ మాత్రమే ప్రభుత్వానికి జీఎస్టీ కడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటుందని కొంత మంది వినియోగదారులు తెలుపుతున్నారు. అయితే మిగతా షాప్‌ల వారు మాత్రం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తూ పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ వినియోగదారులకు బంగారు ఆభరణాలు విక్రయించే సమయంలో ఆ ఆభరణం పై జీఎస్టీ వసూళ్లు చేస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా పక్కనే ఉన్నటువంటి కర్ణాటకలో బంగారు, వెండి ఆభరణాల ధరలు ఏపీతో పోలిస్తే తక్కువగా ఉండడంతో ఆలూరులోని కొన్ని షాప్‌ల వారు ఇక్కడ ఆర్డర్‌తో కర్ణాటక నుంచి తెప్పిస్తూ వాటి పై ట్యాక్స్ పేరుతో అదనంగా వసూళ్లు చేస్తూ వినియోగదారులను నిలువునా దోపిడి చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీనికి తోడు రోజు రోజుకు పెరుగుతున్న బంగారు ధరల వల్ల మధ్యతరగతి ప్రజలు నలిగిపోతున్నారు. గత మూడు నెలల క్రితం ఎటువంటి పెళ్లి ముహుర్తాలు లేకపోవడంతో ప్రసుత్తం పెళ్లిల్లకు ముహుర్తాలు ఉండడంతో బంగారం, వెండి ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో ఇటు మధ్యతరగతి ప్రజలు పెరిగిన ధరల వద్ద బంగారం ఆభరణాలు కొనుగోలు చేయలేక నలిగిపోతున్నారు. పెళ్లిళ్లకు బంగారం కొనాలంటే దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బంగారు పేరు వింటే ఆడ పిల్లల తల్లిదండ్రులు హడలెత్తిపోతున్నారు. గత రెండు మూడు సంవత్సరాల క్రితం తులం బంగారం రూ.40వేలు నుండి రూ.50వేలు మధ్య ఉంటే నేడు దాదాపు రూ.90వేలు ఉండడంతో మధ్యతరగతి ప్రజలు బంగారానికి దూరమయ్యే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

• వివరాలు 2లో

## పోలీస్ పి జి ఆర్ ఎస్ కు 102 ఫిర్యాదులు.

**: ఫిర్యాదులను పరిష్కరించాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ**

**కర్నూలు, మార్చి 3, ప్రభాతవార్త :**
కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 102 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ శ్రీనివాస నాయక్ పాల్గొన్నారు.



## చక్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి

**– రైతులకు, ఎక్కడైనా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చు**
**– సన్‌ఫ్లవర్ జర్మనీ కంపెనీ వారి ప్రయోగం సక్సెస్**





**పాములపాడు (రూరల్), మార్చి 3, ప్రభాతవార్త:**
ఇది వరకు భూమిలోనే విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్న పరిస్థితి ఉంది. కానీ చక్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు అనే అంశంపై సన్‌ఫ్లవర్ జర్మనీ కంపెనీ సిఈఓ, ఫౌండర్ శివర ఘురాం చెన్నుపాటి, డైరెక్టర్ బద్రినాథ్‌లు పరిశోధించినట్లు తెలిపారు. శివరఘురాం బృందం ఆదివారం ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల వెంకట నారాయణరెడ్డి హైదరాబాద్ వారి సతీమణి భానకచర సర్పంచ్ ఆవుల జయసుధ వారి ప్రోత్సాహంతో చక్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి (హైడ్రో డర్బిన్ ప్రొఫెల్లర్ ప్రాజెకు ) ప్రయోగాన్ని కంపెనీవారు వెలుగోడు సమీపంలోని పంట కాల్వల్లో ప్రయోగం చేశారు. పంట కాల్వలకు చక్రాన్ని అమర్చి విద్యుత్ ఉత్పత్తి ప్రయోగాన్ని నిర్వహించారు. విద్యుత్ ఉత్పత్తి అయి బల్బులు వెలగడం జరిగింది. ప్రయోగం విజయవంతం అయింది. అనంతరం భానకచర్ల గ్రామంలో పారి శ్రామికవేత్త ఆవుల నారాయణరెడ్డి స్వగృహం నందు ప్రాజెక్టు భాగస్వాములు ఆవుల రామ మేఘనాథ్‌రెడ్డితో కలిసి శివరఘురాం, బద్రీనాథ్‌లు మీడియాతో మాట్లాడారు. ఇది వరకు భూమిలో విద్యుత్ ఉత్పత్తి అవుతుందని కానీ చక్రం ద్వారా నీటిలో, గాలిలో విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని పరిశోధించడం జరిగిందన్నారు. కానీ వాటిని ఎక్కడ ప్రయోగాత్మకంగా చూడలేదన్నారు. మొట్టమొదటి సారిగా పాములపాడు మండలంలోని ఈ ప్రాంతంలో ఎ వి ఎన్ రెడ్డి సహకారంతో ప్రయోగం చేయడం జరిగిందన్నారు. అందులో విద్యుత్ ఉత్పత్తి కావడం పట్ల ప్రయోగం విజయవంతం అయినట్లు వారు వెల్లడించారు. చక్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవడం అనేది 6 వేల సంవత్ సరాల క్రితమే విమానాశ్రయవేదంలో ఉందన్నారు. ఇది మోడరన్ సైన్స్‌లో లేదన్నారు. మనకు తెలియని విషయాలు వేదాలలో ఎన్నోఉన్నాయని వారన్నారు. మేం కనుకుందామని అనుకున్నామని తప్ప ఈవిషయం ముందే వేదాలలో ఉందని వారన్నారు. ఈవిషయాన్ని కేంద్ర ప్రభుత్వం ఎదుట ఉంచామన్నారు. ఎలాంటి చర్చలు లేకుండా వారు అంగీకరించి 2023లో జరిగిన పూనే, అమృత్‌సర్‌లలో జీ-20 సదస్సులకు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈవిషయాన్ని ప్రొఫెసర్ కామకోటికి తెలియజేయడం జరిగిందన్నారు. ఆయన ఏపీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఐటి మోద్రస్ దా ్వరా ఈ ప్రాజెక్టు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఈప్రాజెక్టు చేయడం జరుగుతుందన్నారు. ఏపీ ప్రభుత్వం కోస్తా ప్రాంతాల్లో కాల్వ గట్ల మీద, గాలిలో ఉత్పత్తి చేయడం వాటిని ఆహ్వానిస్తుందన్నారు. ఈ విద్యుత్ ఉత్పత్తి ప్రయోగ విజయవంతాన్ని ఏపీ ప్రభుత్వం ఎదుట ఉంచుతామన్నారు. రైతుల అగ్రికల్చర్‌కు, సొంత ఇంటికి, ఎక్కడైనా పర్వతాల్లో గాలి ద్వారా, కాల్వ నీటి ప్రవాహం ద్వారా ఎలాంటి డ్యామ్‌లు లేకుండా చక్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చన్నారు. మేం చేసిన ఈప్రయోగం చిన్నపాటిది అన్నారు. ఒకరోజుకు 24యూనిట్ల (1 కిలో వాట్స్)వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఈ విద్యుత్‌ను నేషనల్ హైవే బ్రిడ్జిలకు, సొంత ఇంటికి, అగ్రికల్చర్‌కు ఉపయోగించుకోవచ్చన్నారు. కాల్వల ద్వారా మరిన్ని చక్రాలను అధికంగా ఏర్పాటు చేసినట్లయితే ఒక గ్రామానికి కూడ విద్యుత్‌ను వినియోగించుకోవచ్చన్నారు. ముందు ముందు మరింత కిలో వాట్స్ ఉత్పత్తి ప్రయోగాన్ని చేస్తామన్నారు. అంతేకాక నేవిలో కూడ ఇంధనాన్ని వినియోగించకుండా పడవలకు చక్రాలను అమర్చి విద్యుత్ ఉత్పత్తిచేసే ప్రయోగం చేయనున్నట్లు వారు తెలిపారు. ఆ ప్రయోగం కూడ ఈప్రాంతంలోనే చేస్తామని తెలిపారు. ఏపీ ప్రభుత్వం అంగీకరించినట్లయితే రైతులకు, ప్రజలకు సులభతరంగా తక్కువ ఖర్చుతో విద్యుత్‌ను వినియోగించుకునే అవకాశం రానున్నట్లు వారు తెలిపారు.

# జవానుల త్యాగం.. వెలకట్టలేనిది

**- జవానుల కుటుంబాలకు వైద్యసేవలు అందించే భాగ్యం దక్కడం వైద్యుల అదృష్టం**
**- వైద్యసేవల్లో నంద్యాలను అగ్రగ్రామిగా నిలుపుదామని బైరెడ్డి శబరి పిలుపు**

**నంద్యాల, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి :**
దేశరక్షణలో జవానుల త్యాగం వెలకట్టలేనిదని, వారి కుటుంబాలకు వైద్యసేవలు అందించడం వైద్యులకు దక్కిన అదృష్టంగా భావించాలని నంద్యాల పార్లమెంటు సభ్యురాలు, లోకసభ టిడిపి ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం ప్రపంచవినికిడి దినోత్సవం సందర్భంగా నంద్యాల మధుమణి ఆసుపత్రి ఆవరణంలో నంద్యాల భారతీయుల వైద్యసంఘం ఆధ్వర్యంలో వీరసైనికునికి వందనంపేరుతో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లలో పనిచేస్తున్న సైనికులకు, వారి కుటుంబాలకు నంద్యాలలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత ఓపిడి చికిత్సలు, వినికిడిలోపం ఉన్న నిరుపేదలకు ఉచితంగా చెవిటిమిషన్లు(వినికిడియంత్రాలను) ఎంపి పంపిణీ చేశారు. ఎంపి మాట్లాడుతూ మూగ, చెవిటి పిల్లల తల్లిదండ్రుల కష్టం వర్ణనాతీతమని అభిప్రాయపడ్డారు. విశ్రాంతి లేకుండ దేశసేవలో నిమగ్నమై ఉంటే జవానుల త్యాగం గొప్పదన్నారు. వారికుటుంబాలకు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచివైద్యం అందించడాన్ని అభినందించారు. మధుమణి ఆసుపత్రి ఆధ్వర్యంలో రూ.1000 విలువగల



వినికిడిపరీక్ష(ఓఏఇ) పూర్తిగా ఉచితంగా, వినికిడి సమస్యల వారికి ఉచితపరీక్షలు చేయడం, పుట్టుమూగ, చెవిటిపిల్లలు, శబ్దాలు విన్నా తిరిగి చూడని పిల్లలు, రెండు అక్షరాల పదాలు అత్త, మామ, అమ్మ అని కూడ పలుకలేకపోయిన నిరుపేదలకు ఉచితంగా వినికిడి యంత్రాలు అందించడం, 2-3 సంవత్సరాలైనా అందరి పిల్లలలాగా మాట్లాడలేక పోయిన వారి రెండు చెవులకు రూ.13లక్షల విలువైన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీని మధుమణి నర్సింగ్‌హోం నందు డా.ఎన్‌టిఆర్ వైద్యసేవ, ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద ఉచితంగా చేయడం అభినందనీ యమన్నారు. దేశంలో నంద్యాల లాంటి చిన్నజిల్లాల్లో 150 ఇంప్లాంట్ శస్త్రచికిత్సలు చేసిన ఏకైక ఆసుపత్రి మధుమణిగా నిలవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అందరి సహకారంలో నంద్యాల జిల్లాను వైద్యసేవల్లో అగ్రగ్రామమిగా నిలుపుదామని పిలుపునిచ్చారు. నంద్యాల వైద్యుల బృందాన్ని త్వరలో ఢిల్లీలోని డిఫెన్స్ వమంత్రి వద్దకు తీసుకువెళతానన్నారు. రాష్ట్రంలోనే నంద్యాల వైద్యుల ఉచిత వైద్యసేవలు చాటుదామని ఎంపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్ఎండి.ఫయాజ్, ఎంపి శబరి గురువు డా.ఫణీందర్, నంద్యాల ఐఎంఐ అధ యక్ష, కార్యదర్శులు మధుసూదన రావు, జి.రవిక్రిష్ణ, డా.నాగమణి, డా.మాధవి, మణిదీప్, ఎం.వెంకటమస్తానయ్య, రోహిత్, తదితర వైద్యులు పాల్గొన్నారు.

# అందుబాటులో లేని.. వైద్యాధికారులు..!

**- సిబ్బంది వైద్యంతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి**
**- ఆసుపత్రి పరిధి విస్తారం-సేవలు శూన్యం**





**రుద్రవరం, మార్చి 3, ప్రభాతవార్త**
ప్రజలకు వైద్యసేవలు అందించి అనారోగ్యాన్ని దూరం చేయాల్సిన వైద్యులు అందుబాటులో లేకపోతే రోగుల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఆర్థికస్థోమత లేక ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడిన ప్రజలు అందుబాటులో వైద్యాధికారి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తీవ్రజ్వరంతో బాధపడుతూ ఆసుపత్రి చేరుకుంటే ఉపశమనం దొరుకుతుందని ఆశించిన ప్రజలకు నిరాశత ప్పడం లేదు. దీంతో ఆసుపత్రిలోని బెడ్లపైనే పడుకోవాల్ స వచ్చింది. ఇది మండలకేంద్రమైన రు ద్రవరంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిస్థితి. సోమవారం రోగులు వైద్యపరీక్షల నిమిత్తం 8మంది ఆసుపత్రికి చేరుకున్నారు. వైద్యాధికారి అందుబాటులో లేకపోవడంతో ఉన్న సిబ్బందితోనే అరకొర వైద్యసేవలు పొందాల్సిన పరిస్థితి నెలకొంది. వైద్యాధికారి అందుబాటులో లేకపోతే ప్రజారోగ్యం ఎలా సాధ్యం అవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలకేంద్రమైన రుద్రవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి విస్తారమైన పరిధి ఉంది. సుమారు 15గ్రామాల ప్రజలు వైద్యసేవలు పొందేందుకు ఈ ఆసుపత్రికి నిత్యం వస్తున్నారు. సోమవారం వైద్యాధికారులు విధులకు హాజరుకాకపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి వైద్యాధికారులను అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని రోగులు, ఆయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**డిఎం అండ్ హెచ్‌ఓ వివరణ:** వైద్యాధికారులు అందుబాటులో లేని అంశాన్ని ప్రభాతవార్త డిఎం అండ్ హెచ్‌ఓ వెంకటరమణ దృష్టికి తీసుకు వెళ్లింది. ఆయన వివరణ ఇస్తూ కావ్య అనే వైద్యాధికారిణి కుటుంబసమస్యల నిమిత్తం తనను సంప్రదించారన్నారు. మరో వైద్యాధికారిణి శ్రావణి విధులకు ఎందుకు హాజరు కాలేదో తనకు తెలియదన్నారు. విధు లకు ఎందుకు హాజరు కాలేదో ఆరా తీస్తామన్నారు. మంగళవారం ఇరువురు వైద్యాధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని డిఎం అండ్ హెచ్‌ఓ తెలియజేశారు.



## సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

**- నగరపాలక కమిషనర్ యస్ రవీంద్రబాబు**

**కర్నూలు మున్సిపల్, మార్చి 3, ప్రభాతవార్త:**
నగర పరిధిలోని వివిధ కాలనీలకు సంబంధించి వచ్చే వినతులను సంబంధిత విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని ప్రజాఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అదేశించారు.



సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమానికి 17 అర్జీలు రాగ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ లబ్దిదారులకు హామి ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టీడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

### వార్త ప్రభావం..
## రాయల్ చెరువును విజిట్ చేసిన అధికారులు

**– చెరువులో జంతు కలేబారాలు వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి**
**– చెరువును కాపాడాలని తహశీల్దార్‌కు గ్రామస్తులు ఫిర్యాదు**

**పెద్దకడుబూరు, మార్చి 3, ప్రభాతవార్త**
మండల పరిధిలో చిన్నతుంబళం గ్రామంలో రాయల్ చెరువులో జంతువుల కలేబారాలు..ఆందోళన చెందుతున్న ప్రజలు..అనే శీర్షిక వార్త దినపత్రికలో సోమవారం ప్రచురితం కావడంతో ఎంపిడిఓ నాగరాజు ఆదేశాల మేరకు ఈఓఆర్‌డి జయరాముడు ఆద్వర్యంలో చిన్నతుంబళం, నాగలాపురం, పులికన్వి,బాపులదొడ్డి గ్రామాల పంచాయతీ కార్యదర్శులు దస్తగిరి, మహమ్మద్ రఫిక్,మహేష్ తదితరులు సోమవారం రాయల్ చెరువును విజిట్ చేశారు. స్వయంగా చెరువుపైకి వెళ్లి చెరువులో జంతు కలేబారాలు వేయడం పట్ల గ్రామస్తులను విచారించారు. చెరువు వద్దకు పారిశుద్ధ్య సిబ్బందిని పిలిపించి చెరువులో పడి వున్న వ్యర్థ పదార్థాలు,జంతువుల కలేబారాల ముక్కలను తొలగించారు. చెరువులోకి జంతు కలేబారాలు వేస్తున్న మాట వాస్తవమేనని ఇవి ఎప్పుడుబడితే అప్పుడు చెరువుపై పూజలు చేసిన గొర్రెలు,మేకలను,అలాగే చనిపోయిన కుక్కలు,కోళ్లను గుర్తుతెలియని వ్యక్తులు చెరువులోకి పాడేస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రాయల్ చెరువును విజిట్ చేసి నివేదికను ఈఓఆర్‌డి జయరాముడుకు అందచేసినట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

**చెరువును రక్షించండి :** గ్రామంలో ఉన్న రాయల్ చెరువు పాడైపోకుండా చెరువును కాపాడడంలో నిర్లక్ష్యం చేసిన చెరువు యాజమాన్యంపై చర్యలు తీసుకుని చెరువును కాపాడాలని గ్రామానికి చెందిన బోయ కడుబూరి, కందనాతి మహదేవ,చౌల లక్ష్మన్నలు తహశీల్దార్ గీతా ప్రియదర్శినికి ఫిర్యాదు చేశారు. రాయల్ చెరువులో చేపల కాంట్రాక్టర్ చెరువుపై ఉన్న వ్యక్తులు క్యాట్ ఫిష్‌లను యధేచ్ఛగా చెరువులో సాగు చేస్తున్నారని ఈ ఫిష్‌లను తింటే క్యాన్సర్,ఇతర కొత్త రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నా పట్టించుకోకుండ కాసులకు కక్కుర్తి పడి చెరువు కాంట్రాక్టర్,చెరువు ప్రెసిడెంట్,కమిటీ సభ్యులు పట్టించుకోకుండ చేపలను యధేచ్ఛగా పెంచుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే చనిపోయిన శునకాలు,గొర్రెలు,మేకలు,కుళ్లిన జంతు మాసం రాయల్ చెరువులో వేయకుండ కఠిన చర్యలు తీసుకుని ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు.



# త్వరలోనే కౌతాళంలో వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయిస్తాం

- ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా కృషి చేస్తాం
- రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తంరెడ్డి, బీజేపీ కర్నూలు జిల్లాధ్యక్షులు రామకృష్ణ



**కౌతాళం, మార్చి03, ప్రభాతవార్త;** త్వరలోనే కౌతాళంలో వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయిస్తామని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా కృషి చేస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఆదోని డివిజన్ ఇన్‌చార్జి పురుషోత్తంరెడ్డి, బీజేపీ కర్నూలు జిల్లాధ్యక్షులు రామకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం కౌతాళంలోని అక్కమ్మతోటలో బీజేపీ కౌతాళ మండలాధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశననికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పురుషోత్తంరెడ్డి, బీజేపీ కర్నూలు జిల్లాధ్యక్షులు రామకృష్ణలు మాట్లాడుతూ కౌతాళ మండలానికి వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించాలని ఇదివరకే రా ష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిసి విన్నవించడం జరిగిందన్నారు. కౌతాళంలో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసేందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. మండలంలో ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యలన్నింటినీ బీజేపీ ఆరోగ్యశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగిందన్నారు. తొందరలోనే ఆసుపత్రి మంజూర వుతుందన్నారు. అలాగే వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ప్రతిపక్ష హోదాలో ఉండి కూడా అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజా సమస్యలపై పోరాటం చేయకుండా ఉండిపోయాడన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మూడు ముక్కలాటగా జగన్‌మోహన్‌రెడ్డి చేశాడన్నారు. దీంతో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డిని నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌతాళం మండల ాధ్యక్షులు వెంకన్న, కోసిగి మండలాధ్యక్షులు రాముడు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతన్నలే దేశానికి వెన్నముక..



**హాళగుంద మార్చి3 ప్రభాతవార్త :** రైతన్నలే దేశానికి వెన్నముక.. అని కౌలు రైతు జిల్లా కార్యదర్శి తిమ్మయ్య హోళగుంద సిపిఐ మండల కార్యదర్శి మారెప్ప అన్నారు పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు నకిలీ మందులు విత్తనాలు అమ్మేవాళ్ళ ఎక్కువయ్యారు డబ్బులు ఇవ్వరు సబ్సిడీలు ఇవ్వరు మాకు చేయరు దేశంలోని బడా పెట్టుబడిదారులకు 20 లక్షల కోట్లు రూపాయలు అప్పులు చేశారు దేశానికి అన్నం పెట్టే రైతుకు చిప్ప చేతికి ఇచ్చి ఆడుకోమంటున్నారు పాలకులు. రైతు అప్పుల్లో పుట్టి అప్పుల్లో పెరిగి అప్పుల్లోనే కాలమవుతున్నాడు ఎంత ఎక్కువ వ్యవసాయం చేస్తే అంత ఎక్కువ అప్పులవుతున్నాయి అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరహాలో ప్రతి రైతుకు రెండు రూపాయలు వరకు రుణాలు చేయాలని చేస్తే మీ సొమ్ము తెరవదని అంటున్నాము జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా వంకలు వాగలు కొండలు గుట్టల్లో పనిచేస్తున్నారు కొన్ని వృధా పనులు జరుగుచున్నాయి. కొన్ని పనులు కొన్ని బిల్లులు అసంబద్ధంగా అన్యాయంగా జరుగుతున్నాయి ఉపాధి హామీ పథకంలో అన్యాయాలు జరుగుచున్నాయని అందరికీ తెలుసు వ్యాసం కూలీలు ఖర్చులు భార్య పెరిగాయి రైతులకు ఖర్చులు భరించలేము రామచంద్ర అంటున్నారు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంలో అనుసంధానం చేయాలి ఒక్క ఎకరాకు 50 మంది కూలీలు ను ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం భరించాలి 60 సంవత్సరాల ఎండకు వానకు చెమటోడ్చి పనిచేసిన రైతుల జబ్బులు పాలై ఆసుపత్రికి చేరుకుంటున్నారు మందులకు వైద్యానికి డబ్బులు లేక ఖాళీ చేతులతో ఉంటున్నారు. కావున 60 సంవత్సరాల నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలి ప్రశ్నించిన రైతుకు కర్ర చేతికి వచ్చింది అందుకే వారు లేక ఆకాశం వైపు చూస్తున్నాడు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి రైతుకు 20వేల రూపాయలు పెట్టుబడి సాయం కింద ఇస్తామన్నారు ఎన్నికల అయిన తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులంటే ఇంత అలస కావున వెంటనే అన్నదాత సుఖీభవ డబ్బులు 20 వేల రూపాయలు రైతులకు జమ చేయాలి రైతు పండించిన ఈ డిమాండ్లు పై ఏఐకేఎస్ జాతీయ మహాసభలు గౌరవర్థం మార్చి 15వ తేదీన కర్నూల్ లో రైతు సదస్సు నెరవేస్తున్నాం ఈ సదస్సుకు ఏఐకేఎస్ జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారు వ్యవసాయ రంగంలోని నిపుణులను ఆహ్వానిస్తున్నామురైతు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మండల కేంద్రమైన హోళగుందలో చిన్నాహ్యట గ్రామంలో రైతు సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలని మనవి చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలోరైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య సీనియర్ నాయకుడు ఇబ్రహీం కురువ గాదిలింగప్ప శివమ్మ కే సిద్దయ్య కే సిద్ధప్ప మరి స్వామి హనుమంతు మల్లికార్జున గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు

## ఫెన్సింగ్‌పోటీలకు గురురాజ విద్యార్థి ఎంపిక



**నంద్యాల, మార్చి 3, ప్రభాతవార్త:** కృష్ణా జిల్లా కంచికాచర్లలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఫెన్సింగ్ పోటీల్లో శ్రీగురురాజ పాఠశాల విద్యార్థి జాతీయస్థాయికి ఎంపికయినట్లు పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈనెల 1, 2 తేదిల్లో నిర్వహించిన 11వ ఏపీ ఇంటర్‌డిస్ట్రిక్ చాంఫియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. అండర్-14 సబ్ జూనియర్ విభాగంలో నంద్యాల గురురాజ పాఠశాల విద్యార్థి ఓజో రంగసాయి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో సత్తాచాటి జాతీయస్థాయి పోటీకి ఎంపికవడం ఆనందంగా ఉందన్నారు. ఈనెల 27,28,29 తేదిల్లో ఒరిస్సాలోని కటక్‌లో నిర్వహించే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం విద్యార్థికి షేక్షావలిరెడ్డి అభినందించారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం



**కొత్తపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎదురుపాడు మాడుగుల గ్రామాల్లో చింతలపల్లి కమిటీ, ఆత్మకూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కమిటీ అధ్యక్షులు కె వెంకటేశ్వర్లు, మునిదాసు మాట్లాడుతూ సర్వమానవాళికి సంబంధించిన జ్ఞానం భగవద్గీతలో ఉందన్నారు. సర్వమతాలను సమన్వయ పరిచే త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథాలను చదివి ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవాలన్నారు. భగవద్గీత ద్వారా ప్రజల మధ్య అసమానతలు తొలిగి దైవభక్తిని పెంపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. యోగి ప్రభోదానంద యోగ పీఠం స్థాపించిన శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోదానంద యోగీశ్వర స్వామి వారి రచించిన 100 ఆధ్యాత్మిక రచనలు వివరిస్తు ఇంటింటి ప్రచారం చేశారు. కార్య క్రమంలో సంజీవ పార్థసారధి, చక్రపాణి, మనోహర్, నాగమద్దిలేటి, శేషన్న, భాస్కర్, పార్వతమ్మ, వెంకటేశ్వరమ్మ, నాగలక్ష్మి, మరియమ్మ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రబడ్జెట్ అన్ని వర్గాలకు ప్రయోజనం

-టిడిపి నాయకులు సల్లానాగరాజు



**చాగలమర్రి, మార్చి 3, ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సారథ్యంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాలకు ప్రయోజనం కలిగించేలా ఉందని నంద్యాల జిల్లా బిసిసెల్ నాయకులు నాగరాజుయాదవ్ పేర్కొన్నారు. మండలకేంద్రమైన చాగలమర్రిలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీసమావేశాల సందర్భంగా 2025-2026కు సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నివర్గాల వారికి ప్రాధాన్యత కల్పించినట్లుగా ఉందన్నారు. అందరికి మేలుచేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి పయ్యావులకేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సల్లానాగరాజు మాట్లాడుతూ చాగలమర్రి మండల ముస్లింసోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. బడ్జెట్‌ను అన్నివర్గాల వారు ప్రశంసిస్తున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, ఓబిసి వర్గాలు బడ్జెట్ పట్ల ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలకు పెద్దపీట వేశారన్నారు. రాజధానితో పాటు ప్రజాసంక్షేమానికిపెద్దపీట వేస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్ చంద్రబాబు పాలనదక్షతకు అద్దంపడుతున్నదన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం అమలవుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా మెగా డిఎస్‌సి ద్వారా పోస్టుల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం రానున్న రోజుల్లో అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఎం టివిసి కార్యదర్శి గుత్తినరసింహులు, బిసి సంఘం నాయకులు టైలర్‌బాష, పీరయ్య, వీరంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, బాలదస్తగిరి, కింగ్‌హుసేన్, టైలర్ చోటు, రసూల్, కసినేని ఓబులేసు, లక్ష్మణ్‌నాయక్. రమణ, మోహన్, కృష్ణ, సురేంద్ర, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే పీజేఆర్‌ఎస్

**కొత్తపల్లె, మార్చి 3, ప్రభాతవార్త:** ప్రజా, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తుందని తహశీల్దార్ ఉమా రాణి అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు అన్నిశాఖల మండలస్థాయి అధికారులతో పీజేఆర్‌ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి సమస్య ఉన్న వెంటనే అధికారులకు ధరఖాస్తుల రూపంలోతెలియజేయాలన్నారు. వాటిని వెనువెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు పనిచేస్తారన్నారు. పీజేఆర్‌ఎస్‌లో ముగ్గురు రైతులు భూముల సర్వే కోసం ఒక రైతు భూమిని అన్‌లైన్ చేయాలంటూ ధరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అదేశించామన్నారు. సమస్య ఏదైనా వెంటనే పరిస్కారం చేస్తామన్నారు.

## రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి



**ఆదోని మార్చి3 ప్రభాతవార్త :** ఆదోని పట్టణ సమీపంలోని ఆలూరు రోడ్డులోని మేకవంక ప్రాంతంలో ఉన్న గడ్డివాములు ఆదివారం దగ్గమైనా రైతుకు ప్రభుత్వం పరిహారం అందించాలని బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ, బిజెపి నాయకులు మధుసుదన్ శర్మలు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వింత పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహీద్ మరియు వెంకన్న అనే రైతులు మేక వంక ప్రాంతంలోని వారి పొలాల్లో పశుగ్రాసం కోసం గడ్డివాము, చొప్ప, కందిపొట్టు దాదాపు నాలుగు లక్షల విలువ చేసే పశుగ్రాసాన్ని నిలువ పెట్టుకోగా దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురై దగ్ధమైందని తెలిపారు, సమయానికి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారని అన్నారు. పేద రైతులైన వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ నేడు ఆదోని సబ్ కలెక్టర్ గారిని కలిసి అత్యవసర రైతు ప్రత్యేక నిధి ద్వారా సంబంధిత రైతులకు నష్టపరిహారం అందించాలని, మరియు తాత్కాలికంగా రైతుల దగ్గర ఉన్న పశువులు జీవించేందుకు ఊరుట కలిగించే విధంగా వారంపది రోజులు సరిపోయే పశుగ్రాసాన్ని అందించాలని కోరామని తెలిపారు. ఇందుకు గాను సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరగా ప్రభుత్వ పరంగా వచ్చే సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెవైయం రాష్ట్ర మాజీ కార్యదర్శి శ్రీనివాస ఆచారి, బిజెపి నాయకులు కళ్ళు పోతుల సురేష్, రమేష్ ఆచారి, రంగన్న యాదవ్, వాల్మీకి సాయి ప్రసాద్, తాయన్న, ఏకబోటే శ్రీకాంత్, మహేష్ నాయక్, నాగేష్, జాఫర్, ఆరిఫ్, ఉషా, లక్ష్మీనారాయణ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యత పాటించాలి.



**ఆదోని మార్చి 3 ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాలలో నాణ్యత పాటించాలని బిజెపి నాయకులు.నార్త్ మండలం అధ్యక్షులు బోయ మహాదేవ అధ్యక్షతన కిల్చినపెట్ మరియు బావజీపేట ఏరియాలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రా లలో సందర్శించారు. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు, 2వ వార్డ్ కౌన్సిలర్ సురేష్, బిజెవైయం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్ కుమార్, బిజెపి ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం గర్భవతులు, బాలింతలు మరియు పిల్లలకు అందిస్తున్నటువంటి పోషక ఆహారంలో మంచి నాణ్యత పాటించాలని మరియు అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్యను పెంచాలని టీచర్ మరియు హెల్పర్ కు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి యువరాజ్, విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భయపడకుండా పరీక్షలు రాయాలి

: ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ

**హాళగుంద మార్చి03, ప్రభాతవార్త;** విద్యార్థి విద్యార్థినీలు పరీక్షలు భయపడకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సర విద్యార్థులకు తెలుగు ,హిందీ ,కన్నడ పబ్లిక్ పరీక్షలతో మొదలయ్యాయని ఈ పరీక్షలకు 166 విద్యార్థులు హాజరయ్యారు ముగ్గురు విద్యార్థులు మాత్రం ఆబ్సెంట్ అయ్యారని. వారు తెలిపారు పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ముందు జాగ్రత్తగా త్రాగునీరు వాష్రూమ్స్ లైట్లు ఫ్యాన్లు అందుబాటులో ఉన్నాయన్నారు పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు

## ఆదోని ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై పోరాడుదాం

- దివ్యాంగుల పరిరక్షణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కమతం వెంకటేష్ పిలుపు
- త్వరలో ప్రజా పోరుబాట యాత్ర చేపడతా



**ఆదోనిలీగల్, మార్చి03, ప్రభాతవార్త;** ఆదోని ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా పోరాడుతానని దివ్యాంగుల పరిరక్షణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కమతం వెంకటేష్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదోని ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజలు తనదృష్టకి తీసుకురావాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం వచ్చే నెల నుంచి ప్రజా పోరుబాట యాత్ర ప్రారంభిస్తున్నాని తెలిపారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా తెలుసుకుని వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి గానీ జిల్లా అధికారుల దృష్టికి గానీ తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ముందుకెళ్లడమే పోరుబాట యాత్ర ఉద్దేశమన్నారు. తాను ఆదోని గడ్డ రుణం తీర్చుకోవడానికి సమస్యలపై పోరాడుతానన్నారు. దగ్గరుండి ప్రజల కష్టసుఖాలు చూశానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పోరాడుతానని చెప్పారు. ఆదోని పట్టణంలో రోడ్డు వెడల్పు చేయాలని, దీనిపై వచ్చే నెలలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరాహార దీక్షకు కూర్చొంటున్నట్లు చెప్పారు. ప్రతిఒక్కరూ నిరాహార దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

**ఉయ్యాలవాడ, మార్చి 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హరివరం గ్రామానికి చెందిన కోవెలబాబు భార్య మేరి కడుపునొప్పి తట్టుకోలేక ఆదివారం ఇంట్లో ఏవరు లేని సమయంలో శనగల మాత్రలు మింగి ఆత్మహత్యచేసుకోవడానికి ప్రయత్నించింది. ఆమె పడుతున్న బాధలను చుట్టుపక్కల ఉన్న వారు గుర్తించి వాళ్ళ భర్తకు తెలియజేయడంతో ఆయన కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం మృతిచెందినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో ఎంఎల్‌ఏ పుట్టినరోజు సందర్బంగా అన్నదానం

: 15వార్డు టిడిపి నాయకుడు హరినాథ్‌గౌడ్



**ఆత్మకూరు, మార్చి03, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా 15వ వార్డు టిడిపి నాయకులు హరినాథ్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలసి కరివేన గ్రామ సమీపంలోని ఎస్సార్‌బిసి కాలనీలో వృదా ద్రశమంలో వృద్దులకు సోమవారం కుటుంబ సభ్యులు అరవింద్, భారతి అన్న దానం చేశారు. బుడ్డా రాజశేఖరరెడ్డి పుట్టినరోజు సందర్బంగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తమ నాయకునికి మంచి జరగాలని అందరి ఆశీర్వాదాలు ఉండాలన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ చేశారు.

## పశువులకు ముందస్తు టీకాలు



**కొలిమిగుండ్ల, మార్చి3, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం, బెలుం శింగవరం గ్రామాల్లో 500 పశువులకు టీకాలు వేసినట్లు కొలిమిగుండ్ల పశువైద్యాధికారి రమేష్‌బాబు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో గాలికుంటు వా ్యధి నివారణ కోసం ప్రత్యేక టీకాలు పశువులకు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ ఉత్సవాల్లో భాగంగా ఈ టీకాలు వేసినట్లు రమేష్‌బాబు తెలియజేశారు.

## అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

: పట్టణంలో 2సెంట్ల స్థలం ఇవ్వాలి






**ఆత్మకూరు, మార్చి03, ప్రభాతవార్త:** అర్హులైన నిరుపేదలందరికి రెండు సెంట్లు స్థలాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కే.రామాంజ నేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా నాయకులు రమేష్‌బాబులు అన్నారు. సోమవారం పట్టణంలో గౌడ్ సెంటర్ నుంచి ఎంపిడిఓ కార్యాలయం వరకు అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని ర్యాలీగా వెళ్లి ధర్నా చేసి తహశీల్దార్ రత్నరాధికకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలాది మంది ఇళ్ళు లేని నిరుపేదలు పూరి గుడిసెల్లో అద్దె భవనాలో నివశిస్తూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని గత అనేక సంవత్సరాల నుండి పాలక ప్రభుత్వాలు పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణి చేయడంలో విఫలం చెందాయని గత ప్రభుత్వంలో రాజకీయ కనుసనల్లో ఇళ్ళ స్థలాలు పంపిణి జరిగిందని ఇంకా అనేకమంది నిరుపేదలు ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. పట్టణంలో ప్రభుత్వ స్థలాలు గుర్తించి పేదలకు పంపిణి చేయాలన్నారు. గృహ నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలుక కార్యదర్శి ప్రతాప్, వెంకటశివుడు, అహ్మద్‌హుసేన్, చాందు, లల్లు, ఏసుపు, ముర్తుజావి, స్వామి, షేక్షవలి, ఖదర్, సురేష్, శివ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గాదె శ్రీనివాసులు నాయుడు ఘన విజయం

: పిఆర్‌టియు, మిత్ర సంఘాల నాయకులు సంబరాలు

: ఉపాధ్యాయ కూటమి గెలుపు ఉపాధ్యాయులకు అంకితం



**ఆత్మకూరు, మార్చి03, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా పిఆర్‌టియు, మిత్ర సంఘాల అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం పట్ల పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాష, మిత్ర సంఘాల నాయకులు శంకర్, శివప్రసాద్, అపస్‌లు హర్శం వ్యక్తం చేశారు. మంగళవాం పట్టణంలో ఉపాధ్యాయ కూటమి విజయంతో ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుతూ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరి గొంతుకగా గాదె శ్రీనివాసుల నాయుడు శాసన మండలికి పంపించారని ఇది ఉపాధ్యాయుల విజయంగా భావించాలని ఈ గెలుపు ఉపాధ్యాయులందరికి అంకితం అని కొనియడారు. 12 పిఆర్‌సి కమీషన్ ఏర్పాటు చేయాలన్నారు. 30శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. పెండింగ్ డిఏ విడుదల చేయాలని కోరారు. రంజాన్ మాసంలో ఉర్దూ మీడియం పాఠశాలలకు హాఫ్‌డే స్కూలు షేడ్యుల్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నూర్ మహ్మద్, సయ్యద్ ఇబ్రహీం, హుసేన్ సాహెబ్, దామరేకుల రవి, రామిరెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రదిఫ్, హనుమంతు, కొత్తపల్లె మండల అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ కలిముల్లా, శ్రీనివాసులు, శంకర్, ఉమ్మర్, రాంబాలాజి నాయక్, శోభన్ బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర ఆలయ రథ చక్రాల నిర్మాణానికి సిరుగుప్ప ఎమ్మెల్యే విరాళం

- కుటుంబ సభ్యుల చేతులమీదుగా రూ.3 లక్షలు విరాళం అందజేత
- ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఆలయ పీఠాధిపతులు



**కౌతాళం, మార్చి03, ప్రభాతవార్త;** మండలంలోని మెలిగనూరు గ్రామంలో తుంగభద్ర నది తీరాన వెలిసిన శ్రీ రామలింగేశ్వర ఆలయ రథ చక్రాల నిర్మాణానికి కర్ణాటక రాష్ట్రం సిరుగుప్ప ఎమ్మెల్యే బి.ఎం.నాగరాజు రూ.3 లక్షలు విరాళంగా కుటుంబ సభ్యుల చేతులమీదుగా అందించారు. ఆలయ పీఠాధిపతులకు బి.ఎం. కుటుంబ సభ్యులు బి.ఎం. మణికంఠ, చూడి ఉలిగయ్యలు అందించారు. రామలింగేశ్వరస్వామి దేవాలయ నూతన రథ చక్రాల నిర్మాణానికి కౌతాళం మండల అధ్యక్షులు చూడి ఉలిగయ్య అల్లుడు మరియు సిరుగుప్ప కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ఎమ్మెల్యే బి.ఎం.నాగరాజు రూ.3 లక్షలను కుటుంబ సభ్యుల చేతులమీదుగా అందించినట్లు నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశాల్లో ఉన్నందున రాలేకపోయారన్నారు. త్వరలోనే ఆలయాన్ని సందర్శించి స్వామివారికి పూజలు చేస్తారని చెప్పారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. గ్రామ నాయకులు, అర్చకులు బి.ఎం.కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉమేష్, పవన్‌కుమార్, దేశయ్ శివ చూడి, కురువ నగేష్, హనుమంతు, లక్కే గోవిందు, రిషి పాల్గొన్నారు.

## అయ్యా.. ఇదేమి దోపిడీ..!

(మొదటి పేజీ తరువాయి ) : మహిళలకు అలంకరణగా పరిగణించే బంగారం కుటుంబానికి అత్యవసరంగా పనికొచ్చే సాధనంగా ప్రజలు బంగారాన్ని పరిగణిస్తుంటారు. పసిడి ధరల పై ప్రభుత్వానికి నియంత్రణ లేకపోవడంతోనే పసిడి ధరలు పెరిగిపోతున్నాయని మేధావులు అభిప్రాయపడుతున్నారు. దీనికితోడు ఆభరణాలకు ఉపయోగపడే బంగారం నేడు షేర్ మార్కెట్‌లో పెట్టుబడి వస్తువుగా మారడంతో పసిడి ధరలు పెరగడానికి కారణమని ప్రజలు భావిస్తున్నారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పిన విధంగా చింతకు బంగారు కూడా దొరకదనే మాట వాస్తవంగా మారే రోజులు దగ్గరలో ఉన్నాయని సంకేతాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే పేదలకు దూరమైన పసిడి ప్రస్తుతం మధ్యతరగతి వారికి అందని ద్రాక్షలా మారిందని చెప్పవచ్చు. బంగారు వ్యాపారుల దోపిడిని కళ్లరా చూస్తున్నా ప్రజలు ఇదేమి బంగారం దోపిడయ్యా అని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జీరో బంగారు వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారుల పై చర్యలు తీసుకోవాలని జరుగుతున్న బంగారు, వెండి మోసాలను అరికట్టాలని వినియోగదారులు కోరుతున్నారు.

# ట్రాన్స్కో ఏఈ తీరుపై.. నేమకల్ గ్రామస్తుల ఆగ్రహం..!

**: ఉన్నపలంగా ఆర్ ఓ ప్లాంట్ కు విద్యుత్ కనెక్షన్ కట్**
**: పంచాయతీ అధికారులు చెబుతున్నా.. నిర్లక్ష్యం**
**: త్రాగునీటి ఇబ్బందులతో ప్రజలు లబో..దిబో**

**చిప్పగిరి, మార్చి, 03, ప్రభాతవార్త :** మండలంలోని నేమకల్లు పంచాయతీలో ఆర్వో వాటర్ ప్లాంట్‌కు విద్యుత్తు కట్ చేయడంతో గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు విలేకరులతో సోమవారం మాట్లాడుతూ నేమకల్లు గ్రామపంచాయతీలో వాటర్ ప్లాంట్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అయితే ఈ ప్లాంట్ నుండి తాగునీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ అధికారులు తాగునీరు మినరల్ వాటర్ సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు. కరెంట్ బిల్లు కట్టలేదన్న సాకుతో.. పంచాయతీ అధికారులు బిల్లు కడతామని చెప్పినప్పటికీ వినకుండా ప్రజల ఇబ్బందులతో ట్రాన్స్కో ఏఈ చెలగాటపడుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ కట్ చేయడంతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ కు త్రాగునీరు నిలిపివేయబడిందని ఆరోపించారు. ఈ విషయంపై గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా, డిమాండ్ నోటీసు పంపించాడు, బిల్లు గ్రామపంచాయతీ నుండి కడతామని చెప్పినప్పటికీ వినకుండా ట్రాన్స్కో ఎఇ విద్యుత్తు మినరల్ వాటర్ ప్లాంట్ కు తొలగించడం బాధాకరమని తెలిపినట్లు తెలిపారు. దీంతో గ్రామస్తులు వెంటనే నేముకలు వాటర్ ప్లాంట్ కు తొలగించిన కనెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ట్రాన్స్కో ఏఈ తీరుపై పెద్ద ఎత్తున గ్రామస్తులందరితో కలిసి ఆందోళన చేపడుతామన్నారు. ఈ విషయంపై ట్రాన్స్ ఏఈ నీ వివరణ కొరక విద్యుత్తు బిల్లు చెల్లించనందుకు తొలగించినట్లు నిర్లక్ష్య సమాధానం చెప్పారు. ఇన్చార్జి యు ఓ పి ఆర్ డి వివరణ నేమకల్ గ్రామంలో వాటర్ ప్లాంట్ కు విద్యుత్ తొలగించి త్రాగునీటి ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని విలేకరులు నేమకల్లు పంచాయతీ కార్యదర్శి ఇన్చార్జి యు ఓ పి ఆర్ డి బాలన్నను వివరణ కోరగా, విద్యుత్ ఏఈ కి గ్రామపంచాయతీ నుండి కరెంట్ బిల్లు కడతామని చెప్పినప్పటికీ వినకుండా కనెక్షన్ తొలగించారని ఇది చాలా బాధాకరమన్నారు. గ్రామపంచాయతీలో నుండి వాటర్ ప్లాంట్ ఉందని, బిల్లు చెల్లించాల్సిన బాధ్యత కూడా గ్రామపంచాయతీకి ఉందన్నారు. కచ్చితంగా బిల్లు చెల్లిస్తామన్నారు. అయితే ఏ ఈ వినకుండా విద్యుత్ వ్యాపారం చేస్తున్నాడని ఇది సమంజసం కాదన్నారు. గ్రామాల్లో విద్యుత్ వ్యాపారం చేసేటప్పుడు గ్రామ పంచాయతీలో కూడా చాలా చెల్లించాల్సి ఉందన్నారు. అలాంటిది కష్టమర్ల దగ్గర కరెంట్ బిల్లు కట్టించుకుంటూ పంచాయతీలకు మాత్రం ఎలాంటి రుసుము చెల్లించడం లేదన్నారు. ఇవన్నీ పెట్టుకొని నిర్లక్ష్యంగా త్రాగునీటి వాటర్ ప్లాంట్ విద్యుత్ కట్ చేయడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.

# విద్యాభివృద్ధికి.. కృషి చేయాలి

**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్**



**ఆలూరు రూరల్, మార్చి3, ప్రభాతవార్త:** విద్యాభివృద్ధికి అధికారులు కృషి చేయాలని ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. సోమవారం ఆలూరు ప్రత్యేక అధికారిగా నియామకమైన అజయ్ కుమార్ వీరభద్ర గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కూటమి ప్రభుత్వం రద్దు చేసిన పాఠశాల జీవోను అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. విద్యా వ్యవస్థను గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. తల్లికి వందనంను ప్రతి విద్యార్థికి అందిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం దాని కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించిందన్నారు. ఆయన వెంట ఆలూరు ఎంఈవో చిరంజీవిరెడ్డి, విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు..!

**కౌతాళం, మార్చి03, ప్రభాతవార్త;** మండలంలోని చూడి గ్రామానికి చెందిన హరిజన పెద్ద మారెప్పపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు కౌతాళం సీఐ అశోక్‌కుమార్ సోమవారం విలేకరులకు తెలిపారు. చూడి గ్రామానికి చెందిన ఫిర్యాదారులు తమ మూడేళ్ల కుమార్తె ఇంటి పక్కన ఉన్న హరిజన పెద్ద మారెప్ప అనే వ్యక్తి లైంగికంగా దాడి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పైస్థాయి అధికారులకు పంపుతామన్నారు. త్వరలోనే డీయస్పీ స్థాయి అధికారి వచ్చి విచారణ జరుపుతారని సీఐ చెప్పారు.

## మహిళాదినోత్సవానికి ఎంపి డా.శబరిని ఆహ్వానించిన.. బధిరమహిళాసంఘం



**నంద్యాల, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రపంచమహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల8న నిర్వహించే మహిళాదినోత్సవ వేడుకల్లో పాలుపంచుకోవాలని నంద్యాల జిల్లా బధిరమహిళాసంఘం(మూగ, చెవిటి సంఘం) ప్రతినిధులు మూగిన, వినీత, పాశం, వెంకటకళ్యాణి, అనూష, దివ్యాంగసంఘ జిల్లానాయకులు భార్గవర్దన్‌లు నంద్యాల ఎంపి డా.బైరెడ్డిశబరిని సోమవారం ఆహ్వానించారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ నంద్యాల సంజీవనగర్ సూరజ్ హోటల్‌లో దివ్యాంగమహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రపంచమహిళాదినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. 13జిల్లాల బంచి సుమారు 100 మంది మూగ, చెవిటి మహిళలు వేడుకల్లో పాల్గొంటున్నారన్నారు. ఈ వేడులకు ఎంపి శబరిని ఆహ్వానించగా హాజరవుతానని చెప్పడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని వారు తెలిపారు.

## పొదుపు డబ్బులు ఇవ్వని బ్యాంకు యాజమాన్యం

**- బ్యాంకు ఎదుట బాధితుల ఆందోళన**



**చాగలమర్రి, మార్చి 3, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన చాగలమర్రిలోని ఒక ప్రైవేటు బ్యాంకులో అవసరాల నిమిత్తం పొదుపుచేసిన డబ్బులు ఇవ్వకుండ బ్యాంకు వారు ఇబ్బందులకు గురిచేయడంతో బాధితులు బ్యాంకు ఎదుట సోమవారం నిరసన వ్యక్తం చేశారు. చాగలమర్రి న్యూబిల్డింగ్స్ స్టేట్‌బ్యాంకు ప్రక్కన ఉన్న జనని మ్యాక్స్ లిమిటెడ్ సంస్థను 2021లో ఏర్పాటుచేశారు. ఇందులో చిరువ్యాపారులు, బట్టలదుకాణాలు, కిరాణా వ్యాపారులు వారికి తోచినంత వరకు రోజువారీగా డబ్బులు పొదుపుచేసుకునే వారు. వ్యాపార అవసరాల నిమిత్తం రుణం, వడ్డీదరూపంలో జమ చేసిన మొత్తాన్ని వినియోగించుకోవచ్చునని పలువురు బ్యాంకులో జమ చేశారు. చాగలమర్రితో పాటు పరిసరాల్లోని గ్రామస్తులు ఈ బ్యాంకులో జమచేశారు. ఆరునెలలుగా జమచేసిన డబ్బులు వ్యాపారానికి, అవసరానికి ఇవ్వాలని అడిగినా స్పందనలేదు. వడ్డీలేకపోయినా తాము జమచేసిన అసలు ఇవ్వాలని ఆరునెలల నుంచి బ్యాంకు చుట్టూ పడిగాపులు పడుతున్నా ప్రయోజనం లేకుండ పోయింది. అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేయడంతో విసిగిపోయిన బాధితులు నిరసన వ్యక్తం చేశారు. జనని మ్యాక్స్ లిమిటెడ్ సిఇఒ వెంకటరమణకు ఫోన్లు చేస్తున్నా సమాధానం లేదు. వాట్సాప్ మెసేజ్‌లకు స్పందనలేదని ఖాతాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్కరు రూ.10వేల నుంచి లక్షవరకు జమచేశారు. ఎంత విన్నవించినా స్పందన లేకపోవడంతో జమ చేసిన వారు అయోమయంలో పడ్డారు. ప్రభుత్వ అధికారులు స్పందించి బ్యాంకు యాజమాన్యం నుంచి జమ చేసిన డబ్బులు ఇప్పించాలని ఖాతాదారులు కోరుతున్నారు.

## స్మశానం కోసం కదిలిన గ్రామస్తులు

**నంద్యాల, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి :**

స్మశానం లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని తమ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులంతా కదిలి వచ్చి ప్రజాసమస్యల పరిష్కారవేదికలో కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. స్మశానవాటిక ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు కలెక్టరు తెలియజేశారు. నంద్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కాం వేదికలో తాను సమస్యను విన్నవించి 713రోజులైందని, కలెక్టరమ్మ తన సమస్యను పరిష్కరిస్తానని ఆశతో ఉన్నానని అర్జీదారుడు తెలిపారు.

**21సార్లు విన్నవించుకున్నా:** తన సమస్యను పరిష్కరించాలని 21సార్లు విన్నవించుకున్నానని అర్జీదారుడు ప్రజాసమస్యల పరిష్కారవేదికలో కలెక్టరుకు విన్నవించారు. ఈ సారైనా అర్జీదారుడి సమస్య ఏమిటో, పరిష్కారమవుతుందో లేదో చూడాలి.



# వికలాంగులకు మూడు చక్రాలసైకిల్స్‌లను పంపిణీ చేసిన కలెక్టరు

## : బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయండి



**నంద్యాల, మార్చి 3,ప్రభాతవార్తప్రతినిధి**

జిల్లా కలెక్టరు జ.రాజకుమారి వికలాంగులకు మూడు చక్రాల సైకిల్స్‌లను పంపినీ చేశారు. ప్రజా పిర్యాదుల వేదికలో మూడు చక్రాల సైకిల్స్ కావాలని దరఖాస్తు చేసుకున్న వికలాంగ లబ్దిదారులకు వీల్‌చైర్‌లను పంపినీ చేస్తున్నామని చెప్పారు. సోమవారము కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ హాలుల్లో ప్రజా సమస్యల పరిష్కర వేదికలో బాగంగా వికలాంగులకు ల్యాప్‌ట్యాప్‌లను కలెక్టరు అందించారు. ఇందులో జేసి విష్ణుచరణ్ డిఆర్ రాములునాయక్ స్పెషల్ డిప్యుటి కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భముగా కలెక్టరు మాట్లాడుతూ వీల్ చైర్ కావాలని దరఖాస్తు చేసుకున్న ఐదు మంది వికలాంగుల లబ్దిదారులకు మూడు చక్రాల సైకిల్స్‌లను పంపినీ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కొక్క వీల్ చైర్ రూ 8000విలువ గల 5 వీల్ చైర్లను పంపినీ చేశామన్నారు. అలాగే అరు మంది దివ్యాంగులకు 30వేల విలువల గల ల్యాప్‌ట్యాప్‌లను పంపిణీ చేశామన్నారు. ఇకనుండి వీల్ చైర్స్ కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు వీల్ చైర్‌లను ఇంటి వద్దనే పంపినీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు వికలాంగుల సంక్షేమ అదికారులను అదేశించారు,. ఈ నెల 8వ తేదిన అంతర్‌జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో బాగంగా బాల్యవివాహాల నిర్మూన కోసం సంతకాల సేకరణ చేపట్టడము జరుగుతోందని ఈ మేరకు అన్ని మండలాలలోకూడా అంతర్‌జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు నిర్వహించేలీ చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు. అనంతరము బాల్యవివాహాలకు వ్యతిరేఖముగా కృషి చేస్తామని జిల్లా డివిజన్ నియోజక వర్గ, మండల స్థాయిఅదికారులతో ప్రతిజ్ఞ చేయించారు. పిజిఅర్‌యస్ హాల్ అవరణములో ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో కలెక్టరు జేసి అన్ని శాఖల ఉన్నతాదికారులు పాల్గొన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ అవసరం

**: దినేదేవరపాడులో వన్యప్రాణి దినోత్సవం**



**కర్నూలు మార్చి, 03, ప్రభాతవార్త :** వన్యప్రాణులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని కర్నూలు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విజయ్ కుమార్ తెలిపారు అదే క్రమంలో అడవులను కాపాడుకోవడం కూడా మరింత అవసరమని ఆయన వివరించారు వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా కర్నూలు నగర శివారులలోని దివ్యదేవరపాడు చైతన్య స్కూల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు రేంజ్ ఆఫీసర్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతకు వన్యప్రాణులు ఎంతో సహకరిస్తాయని పేర్కొన్నారు చాలా సమయాల్లో మనుషులకు వన్యప్రాణులకు సంఘర్షణ జరుగుతుందన్నారు అలాంటి సమయంలో చాలా జాగ్రత్తగా తో వ్యవహరించాలని ఆయన సూచించారు అదేవిధంగా పాముల విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు ముఖ్యంగా అడవుల విస్తీర్ణం తగ్గడం వలన చాలా సమస్యలు వస్తాయి అన్నారు వర్షపాతమే కాక ఆక్సిన్ కొరత కూడా వస్తున్న ఆక్సిజన్ కొరత కూడా వస్తుందన్నారు కావున అడవుల సంరక్షణ పై ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు ఉద్యోగులు పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు

# కలెక్టరేట్‌ను శుభ్రముగా ఉంచండి

**: డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ**



**కర్నూలు , మార్చి 3, ప్రభాతవార్త :**

కలెక్టరేట్ లోని కార్యాలయాలు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్యాలయ సముదాయం లోని కార్యాలయాల అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి కోరారు. సోమవారం సాయంకాలం డిఆర్ఓ ఛాంబర్ లో కలెక్టరేట్ లోని కార్యాలయాల అధికారుల సమావేశం నిర్వహించి అన్ని కార్యాలయాలలో ఫైల్స్ దుమ్ము ధూళి , బూజు లేకుండా చూసుకోవాలని అందుకు కార్యాలయంలోని అటెండర్ లను బాధ్యులుగా చేసి పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు కార్యాలయాల వెలుపల కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ముఖ్యంగా కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తులలో ఉన్న కార్యాలయాల కిటికీ ల నుండి చెత్త బయటకి వేస్తున్నట్లు తెలుస్తున్నది , కాబట్టి ఆ కార్యాలయాల అధికారులు ఆ విధంగా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని క్యాంటీన్ నిర్వాహకులు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మరియు జంతువులను ఆకర్షించే విధంగా తినుబండారాలు పడవే యరాదని ఆ విధంగా చేయనిచో వారిని ఖాళీ చేయించవలసి వస్తుందని హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయాల సముదాయం ను పరిశుభ్రంగా ఉంచే సూచనలు తెలుపు సైన్ బోర్డులు మరియు అవసరమైన ప్రదేశాలలో డస్ట్ బిన్ ల ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టరేట్ ఏవో జయశ్రీ ని ఆదేశించారు. ఈ సమావేశానికి ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిపిఓ భాస్కర్, డి సి ఓ రామాంజనేయులు ,డి ఆర్ డి ఎ పిడి వెంకటరమణయ్య, కలెక్టరేట్ ఏవో జయశ్రీ , ఇతర కార్యాలయాలు పరిపాలన అధికారులు పాల్గొన్నారు.

## మీ జీవితాల్లో మార్పు తెచ్చుకోండి..

**: నాటుసారా వల్ల అనర్థాలున్నాయి : ప్రొహిబిషన్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు**



**నందికొట్కూరుటౌన్, మార్చి 3, ప్రభాతవార్త :**

నాటుసార తయారీ వల్ల చాలా అనర్థాలున్నాయని, సారా తయారీని మానుకుని మీ జీవితాల్లో మార్పు తెచ్చుకోండని కర్నూలు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు ప్రజలకు సూచించారు. మండలంలోని కోళ్లబావాపురం గ్రామంలో సోమవారం ఎక్సైజ్ శాఖ అధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ గ్రామ ప్రజలు చేసే మంచి పనుల వల్ల గ్రామానికి మంచిపేరు రావాలి కానీ, చట్ట వ్యతిరేక పనులు చేసి గ్రామానికి చెడ్డపేరు తేకూడదన్నారు. నందికొట్కూరు మండలంలో నాటుసారా తయారీ కోళ్లబావాపురం గ్రామంలో అధికంగా ఉండడం బాధాకరమన్నారు. సన్మార్గంలో జీవించేందుకు ప్రభుత్వం ఎంత చేయూతనిస్తున్నా ఇప్పటికీ ఈ గ్రామంలో నాటుసారానే నమ్ముకుని కొందరు జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. వారి జీవితాలతో పాటు వారు తయారు చేసిన సారా తాగడం వల్ల ప్రజల ప్రాణాలు కూడా పణంగా పెట్టిన వారవుతారన్నారు. సారా తయారు చేసి సాంఘికంగా, ఆర్థికంగా, చట్టపరంగా నష్టాలు కొని తెచ్చుకుంటున్నారన్నారు. సారా తయారీని పూర్తిగా నిషేధించాలనే ఉద్దేశంతో వారిలో చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వం నవోదయం 2.ఓ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందన్నారు. సారా తయారీని మానుకుని కులవృత్తులు, వ్యవసాయం వైపు దృష్టి సారించాలని, ఇంకా ఏదైనా ఉపాధి కావాలంటే తాము కూడా వారికి మార్గం చూపేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు, ఎస్ఐ జఫ్రుల్లా, బ్రాహ్మణకొట్కూరు పోలీసుస్టేషన్ ఎస్ఐ పూజారి తిరుపాలు, పంచాయతీ కార్యదర్శి శివన్న తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో 30 పోలీసుయాక్ట్ అమలులో ఉందా?

**నంద్యాల, మార్చి 3. ప్రభాతవార్త ప్రతినిధి**

ఇటీవల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను పరిశీలిస్తే 30పోలీసుయాక్టు అమలులో ఉందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించడాన్ని నియంత్రించేందుకు ముందుగా పోలీసుల అనుమతి పొందవలసి ఉంది. ఎలాంటి అనుమతులు లేకుండ ర్యాలీలు, మోటారుసైకిలు ర్యాలీలు హోరెత్తుతుంటే సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుడాన్ని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. చట్టం అందరికి సమానమైనప్పుడు నంద్యాలలో చోటుచేసుకున్న అంశాలు ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయేవిగా ఉన్నాయని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. బహిరంగర్యాలీలు, సభలు, సమావేశాల నిర్వహణకు పోలీసు ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి పొందాలి. అనుమతులు పొందినప్పటికి ప్రజలకు ఇబ్బందిలేకుండ కార్యక్రమాలను నిర్వహించుకోవాల్సి ఉంది. ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించే మార్గాలను, సమయాలను ప్రజలకు ఇబ్బదిలేకుండ పోలీసులే సూచించవచ్చు. రహదారిలో, నడిరోడ్డులో సమావేశాలు ఏర్పాటుచేసుకోవాలంటే జిల్లామేజిస్ట్రేట్, సబ్‌డివిజన్ అధికారుల ఆదేశాలమేరకు నడుచుకోవాల్సి ఉంటుంది. అందుకు విరుద్ధంగా ఉంటే రద్దుచేయడానికి,చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు 30పోలీసుయాక్టు అమలవుతుంది. ర్యాలీలు, బహిరంగసభలకు అధికారులకు దరఖాస్తుచేసి అనుమతి పొందిన తర్వాతనే ప్రజలకు ఇబ్బంది కలుగకుండ నిర్వహించుకోవచ్చు. నంద్యాల పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండ బైక్‌ర్యాలీలు, తదితర వాటని నిర్వహిస్తూ ప్రజలను అసౌకర్యానికి గురిచేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చట్టానికి అందరు సమానమేనని నిబంధనలను ఎవరు అతిక్రమించినా, ఎంతటివారైనా వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. పట్టణంలో ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్న ర్యాలీలు, తదితరవాటికి పోలీసులు చెక్ పెట్టవలసి ఉంది. అనుమతులులేకుండ ర్యాలీలు, తదితర వాటిని నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మహిమాన్వితుడు.. గంజహళ్లి బడేసాహేబ్





**గోనెగండ్ల మార్చి 3 ప్రభాతవార్త**

కులమతాలకు అతీతంగా ..భక్తుల గుండెల్లో మహిమాన్వితుడుగా విరాజిల్లుతున్న గంజహళ్లి బడేసాహేబ్ ఎమ్మిగనూరు నియోజకవర్గం,గోనెగండ్ల మండల పరిధిలోని గంజహళ్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీ సద్గురు మహాత్మ బడేసాహేబ్ స్వాముల దర్గా ఎంతో ప్రసిద్ధిగాంచింది.ప్రతి ఏటా జరిగే స్వామి వారి ఉత్సవాలకు జిల్లాలోనే కాక ఏపీ,తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు.ఈ ఉరుసు సమయంలో గంజహళ్లి గ్రామంలో ఇసుక వేస్తే రాలదన్నట్లు భక్తులు తరలివస్తారు.

శ్రీశ్రీసద్గురు మహాత్మ బడేసాహేబ్ వారి 331వ ఉరుసు మహోత్సవాలు ఈనెల 5వతేదీన బుధవారం స్వామి వారి గంధం,6వతేదీన గురువారం స్వామి వారి ఉరుసు, 7వతేదీన శుక్రవారం స్వామి వారి జియారత్ ఉంటుందని దర్గా పీఠాధిపతులు తెలిపారు.

**స్వామి చరిత్ర...:** కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ తాలూకా పొదల కందకూరు గ్రామానికి చెందిన బీయమ్మ,జిందేసాహేబ్‌ల కుమారుడు శ్రీశ్రీసద్గురు మహాత్మ బడేసాహేబ్.పువ్వు పుట్టగానే పరిమిళిస్తుందని అన్న చందంగా బడేసాహేబ్ చిన్ననాటి నుండే ఆధ్యాత్మికను వంటిపట్టించుకున్నాడు.తన మహిమలు చూపుతూ గంజహళ్లి గ్రామానికి చేరుకున్నాడు. ఈ గ్రామంలో అనేక మహిమలు చూపడమేకాక ప్రజల కష్టాలు తీర్చి మహిమాన్వితుడిగా పేరుగాంచాడు.ఆ రోజుల్లో తాను ఉన్న చోటి నుంచే ప్రముఖ పుణ్యక్షేత్రాలను భక్తులకు చూపించే వారని,ఎన్నో మహిమలు చూపించి భక్తులను మైమరిపించేవారని. 1894 సంవత్సరంలో స్వామివారు జీవసమాధి అయ్యారు.నాటి నుండి స్వామి వారి ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తారు.

**ఇక్కడ పాలు అమ్మరు....కొనరు...:**

గంజహళ్లి గ్రామంలో బడేసాహేబ్ స్వామి ఆజ్ఞ ప్రకారం పాలు అమ్మరు,కొనరు.అంతేగాకుండా గ్రామ శివారులో ఆవును వధించరు.ఆవును వధిస్తే వారికి కుష్ఠువ్యాధి రావడమేగాక, వారి కుటుంబం అంతరించిపోతుందని తరాలుగా వస్తున్న ఆచారం.

**పతి గురువారం అన్నదానం..:**



ఇక్కడకి వచ్చే వందలాది భక్తులకు ప్రతి గురువారం అన్నదానం కార్యక్రమం చేపడుతారు.అలాగే ప్రతి అమావాస్య రోజున భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తారు.

**ప్రత్యేక ఏర్పాట్లు...:**

ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించే ఉరుసును పురష్కరించుకుని దర్గా కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.తాగునీటి వసతి,చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తారు.దర్గాను రంగులతో అందంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు. ఎమ్మిగనూరు ఆర్టీసీ డీపో భక్తుల కోసం ప్రత్యేక బస్సులను నడుపుతుంది.గోనెగండ్ల సీఐ గంగాధర్ ఉరుసును పురస్కరించుకుని గట్టి బందోబస్తు నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవటంతోపాలు ఉరుసుకు వచ్చే మహామహాలకు, నాయకులకు దర్గాను సందర్శించుకుని పూజలు చేసుకునేందుకు వచ్చే భక్తులకు బందోబస్తు నిర్వహిస్తారు.